విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

బలవంతపు నోటీసులను తీవ్రంగా ఖండిస్తున్నాం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : వై నాట్ ఓపిఎస్ పేరిట విజయవాడలో సెప్టెంబర్ 1న జరగనున్న ధర్నాలో పాల్గొనకుండా పోలీసులు నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఏపీటీఎఫ్ సియస్‌పురం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాసులు, జేఎస్ ఆనంద్‌బాబు, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ తెలిపారు. నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరని, ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం వెంటనే సిపిఎస్‌ను రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

నేడు కొమరోలులో విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-కొమరోలు : పట్టణంలో గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు కొమరోలు మండల విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. విద్యుత్ లైన్లలో మరమ్మతుల దృష్ట్యా గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామన్నారు. కావున విద్యుత్ శాఖ సిబ్బందికి, వినియోగదారులు సహకరించాలని తెలిపారు.

గడ్డం వారి వివాహ వేడుకల్లో దారపనేని

విశాలాంధ్ర-పామూరు : మండలం లోని తూర్పు కోడిగుడ్లపాడుకు చెందిన గడ్డం వెంకటస్వామి (లేట్) సిద్ధమ్మల మనవరాలు గడ్డం తిరుపతిరావు, నాగమణి దంపతుల కుమార్తె పావని (పల్లవి), సిఎస్‌పురం మండలం నల్ల మడుగులకు చెందిన బైపనేని రమణయ్య లీలావతిల కుమారుడు వెంగళరావుల వివాహ వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో పూనాటి రామానాయుడు, పచ్చావ వెంగయ్య, గోగినేని వెంకటేశ్వర్లు, గడ్డం వెంకటరత్నం, శ్రీనివాసులు, నూతంగి నారాయణ, నరసింహారావు, లక్ష్మీనారాయణ, దారపనేని చిన్న చెన్నయ్య, తదితరులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

ఘనంగా రక్షాబంధన్ వేడుక ఎంపీపీ గాయం సావిత్రి

దాసర్లపల్లి సర్పంచ్ భవనం కృష్ణారెడ్డికి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు: హనుమంతునిపాడు మండల ఎంపీపీ గాయం సావిత్రి స్వగృహం నందు రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాసర్లపల్లి సర్పంచ్ భవనం కృష్ణారెడ్డికి ఎంపీపీ గాయం సావిత్రి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భవనం కృష్ణారెడ్డి మాట్లాడుతూ మా చెల్లెలు ఎంపీపీ సావిత్రి నాకు రాఖీ కట్టినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.

ముప్పళ్లపాడు మాజీ సర్పంచ్ పిచ్చిరెడ్డికి : ఎంపీపీ గాయం సావిత్రి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పిచ్చిరెడ్డి మాట్లాడుతూ మా చెల్లెలు ఎంపీపీ సావిత్రి నాకు రాఖీ కట్టినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అలానే అన్నా చెల్లెల అనుబంధం ఎంతో ఆత్మీయమైందని మాజీ సర్పంచ్ పిచ్చిరెడ్డి తెలిపారు.

తహసిల్దార్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండల తాసిల్దార్ విడుదల కిరణ్‌కు ఎమ్మార్పీఎస్ నాయకులు శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఆగష్టు15న కలెక్టర్ జిల్లా ఇంచార్జి మంత్రి చేతులమీదుగా చేసిన సేవలకు ఉత్తమ సేవ పురస్కారం అందుకున్నారు. అందుకుగాను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మయ్య మాదిగ ఆదేశాలతో త్రిపురాంతకం ఎమ్మార్పీఎస్ నాయకులు సత్కరించారు. అనంతరం తాసిల్దార్ కిరణ్‌కు అభినందనలు తెలిపి ఇంకా మరెన్నో పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పీటర్ మాదిగ, నాగరాజు, సుధా, లాజర్, బాలు, సాగర్, కిరణ్ మరికొందరు ఎమ్మార్పీఎస్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

వంద రూపాయల నాణెంపై ఎన్టీఆర్ బొమ్మ



విశాలాంధ్ర-హనుమంతునిపాడు : వంద రూపాయల నాణెంపై ఎన్టీఆర్ బొమ్మ ముద్రించడం అభినందనీయమని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి అన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రతీక నందమూరి తారక రామారావు అని ఆయన ముఖ చిత్రంతో 100 రూపాయల నాణెంను సోమవారం రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము విడుదల చేయటం హర్షించ దగినదని బుధవారం ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

అంగన్‌వాడీలకు యూనిఫామ్ పంపిణీ



యూనిఫామ్ పంపిణీ చేస్తున్న ఎంపీపీ ఉషామురళీ

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక వైకేపీ కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు యూనిఫామ్ పంపిణీ కార్యక్రమం సీడీపీఓ సిహెచ్ భారతీ ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ ముఖ్య అతిథిగా పాల్గొని అంగన్‌వాడీలకు యూనిఫామ్ అందజేశారు. చిన్నారల ఉజ్వల భవిష్యత్తుకు రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న అన్ని రకాల సదుపాయాలను వారికి అందించటంలో అంగన్‌వాడీల పాత్ర ఎనలేనిదని ఎంపీపీ కొనియాడారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుభాషిణి, యాక్టివ్ సూపర్‌వైజర్ కె.ఆదిలక్ష్మీ, కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

బండి వారి వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే మద్దిశెట్టి

విశాలాంధ్ర-పామూరు : వివేకా, ఓమేగా విద్యా సంస్థల సెక్రటరీ బండి భాస్కర్ రావు, లక్ష్మీ కుమారి దంపతుల కుమారుడు రామదాసు, పూర్ణిమల వివాహ రిసెప్షన్ మంగళవారం రాత్రి స్థానిక పువ్వాడి రాధాకృష్ణ కళ్యాణ మండపంలో వైభవముగా నిర్వహించారు. దర్శి శాసనసభ్యులు మద్దిశెట్టి వేణు గోపాల్, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుస్సేన్ రెడ్డి, వైసీపీ మండల యువజన అధ్యక్షులు, పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, వివేక ఒమేగా విద్యాసంస్థల కరస్పాండెంట్ కల్లూరి రామిరెడ్డి, పామూరు, సిఎస్ పురం సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, చల్లా సుబ్బారావు, బోయళ్ళ నారాయణరెడ్డి తదితరులు వివాహ రిసెప్షన్ లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ప్రజలపై భారాలు మోపుతున్న ప్రభుత్వాలపై ఉద్యమించాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్

విశాలాంధ్ర-పామూరు : ప్రజలపై మోయలేని భారాలు మోపుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమించాల్సిన అవసరం ఆసన్నమైందని పశ్చిమ ప్రకాశం జిల్లా సీపీఎం కార్యదర్శి సయ్యద్ హనీఫ్ అన్నారు. బుధవారం స్థానిక మమ్మీ డాడీ సెంటర్ లో సమరభేరి జీపు జాతను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలతో ధరలు పెరుగుదలకు కారణమైందన్నారు. ప్రైవేటీకరణ వల్ల నిరుద్యోగాన్ని పెంచుతూ ప్రజలపై భారలు మోగిస్తున్నారని, కరెంటు చార్జీలు పలు విధాలుగా సర్‌చార్జీ, కస్టమర్ ఛార్జింగ్ పేరుతోటి ఏడుసార్లు పెంచి భారాలు మోపారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని పక్కనపెట్టి రాష్ట్రాలకు ద్రోహం చేస్తుందని, ప్రత్యేకహోదా, విభజన హామీలు, విశాఖ ఉక్కు కాపాడుటలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రకాశం జిల్లా సమగ్ర అభివృద్ధికై నిధులు రాబట్టడంలో విఫలమయ్యారని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కొమ్మలపాటి మాల్యాద్రి, కేశంకర్, సిహెచ్ నాగేశ్వరావు, సయ్యద్ గౌస్ బాషా, షేక్ అల్లాబక్ష, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి ఆగ్రో ఇండస్ట్రీస్‌ను ప్రారంభించిన ముత్తుముల

విశాలాంధ్ర-కంభం : కంభం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో బెస్తవారిపేట మండల ప్రధాన కార్యదర్శి గుంటక నరసింహా యాదవ్ నూతన జ్యోతి ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి, ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. వ్యాపారం మంచి లాభాలతో ముందుకు వెళ్లాలని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కంభం, మరియు బెస్తవారిపేట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్యాస్ పై ఊరట. సిలిండర్ పై రూ.200 తగ్గింపు

- ప్రధాని ఉజ్వల పథకం కనెక్షన్ సిలిండర్ పై రూ.400
- ఎన్నికల నేపథ్యంలో బీజేపీ తాయిలం
- జిల్లాలో మూడు లక్షల కుటుంబాలకు ప్రయోజనం

విశాలాంధ్ర-కనిగిరి : కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లకు ఆకట్టుకోవటానికి తాయిలాల ప్రకటన ప్రారంభించింది. సాధారణ వినియోగదారులకు సిలిండర్ పై రూ. 200 తగ్గిస్తున్నట్లు మంగళవారం ప్రకటించింది. అదే ప్రధాని ఉజ్వల పథకం కింద కనెక్షన్ కలిగిన పేదలకు అయితే సిలిండర్ పై 400 తగ్గుతుందని వెల్లడించింది. నగర ప్రాంతాల్లో అయితే ఒక్కో కుటుంబం ఏడాదికి పది నుంచి 12 సిలిండర్లు వినియోగిస్తుంటుంది. ఈ లెక్కన చూసుకుంటే సాధారణ వినియోగదారులకు ఏడాదికి రూ.2000 నుంచి రూ. 2400 భారం తగ్గుతుంది. బీజేపీ రెండోసారి అధికారం లోకి వచ్చిన తర్వాత ఏడాదికి రూ.200 చొప్పున గ్యాస్ సిలిండర్ ధర పెరుగుతూ వచ్చిన సంగతి తెలిసిందే. 2020 మే నెలలో గ్యాస్ సిలిండర్ ధర రూ. 594 ఉండేది. అందులో తిరిగి రూ. 194 రాయితీ కింద వెనక్కి బ్యాంకు ఖాతాలో జమ అయ్యేవి. ఆ తర్వాత 2021 మే నెలలో సిలిండర్ ధర రూ.830కి చేరింది. 2022లో మే నాటికి రూ. 1008 అయింది. అదే ఏడాది జులై నెలలో రూ 1061 చేశారు. రాయితీ పూర్తిగా తగ్గించేశారు. ఈ ఏడాది మార్చిలో అదే సిలిండర్ ధర రూ .1111 చేశారు. మూడేళ్లలో సిలిండర్ ధర రెట్టింపు చేశారు. గ్యాస్ ధర పెరుగుదలపై అంత ఆగ్రహంతో ఉన్నారు ఈ నేపథ్యంలో ఎన్నికలు సమీపంలలో ఉండటంతో కంటి తుడుపుగా సిలిండర్ పై 200 తగ్గించారు.

జిల్లాలో మూడు లక్షల కుటుంబాలకు ప్రయోజనం :- ప్రకాశం జిల్లాలో గ్యాస్ సిలిండర్ ధర 200 పెంచడంతో సుమారు మూడు లక్షల కుటుంబాలకు కొంతమేర లబ్ధి చేకూరాలని ఉంది. ప్రధాని ఉజ్వల బాధకం కింద సుమారు ఒకటిన్నర లక్ష కలెక్షన్లు ఉండగా ఆ కుటుంబాలకు ప్రయోజనం కలగనుంది. ఏది ఏమైనా బిజెపి ప్రభుత్వం ఎన్నికలు తరుముకొస్తున్న నేపథ్యంలో ఓటర్ల మెప్పు పొందటానికి ఆలోచన చేస్తుందని పలువురు మేధావులు, రాజకీయ నాయకులు అభిప్రాయపడుతున్నారు.

దళిత మహిళకు ప్రభుత్వమే పక్కా గృహాలునిర్మించి ఇవ్వాలి

దళిత సంఘాల డిమాండ్

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలం బొట్లపాలెం గ్రామం హత్యాయత్న బాధితురాలు కామునూరి మౌనిక, జక్కుల అనురాధ కుటుంబానికి ప్రభుత్వం పక్కా గృహం మంజూరు చేయాలని కోరుతూ దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బాధితురాలుతో కలిసి హౌసింగ్ ఏఈ షాకీర్‌కి వినతిపత్రము అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర దళితసేన దర్శి నియోజకవర్గ ప్రధానకార్యదర్శి జి ప్రేమ్ కుమార్, నవ్యాంధ్ర మాదిగ చర్మకారులు,డప్పు కళాకారుల పోరాడు సమితి రాష్ట్రవ్యవస్థాపక అధ్యక్షులు కవలకుంట గోవింద ప్రసాద్ మాదిగ మాట్లాడుతూ ఈనెల 14వతారీఖున బొట్లపాలెం గ్రామంలో దళిత మహిళలైన జక్కుల అనురాధ, కామనూరి మౌనిక అదేగ్రామానికిచెందిన గంగిరెడ్డి బ్రహ్మారెడ్డి, పుల్లమ్మలు అర్ధరాత్రి హత్యా యత్నా నానికి గురి అయిన ప్రభుత్వం దళిత సంఘాల ప్రతినిధుల కోరిక మేరకు దర్శి నగర పంచాయతీ. పరిధిలో సాయి నగర్ గ్రామ సర్వే నెంబర్135/లో ఐదుసెంట్ల భూమిని పట్టా మంజూరు చేయడం జరిగింది. ప్రభుత్వం పక్క గృహము మంజూరు చేసి నిర్మించిఇవ్వాలని స్థానిక హౌసింగ ఏ ఈ షాకీర్ భాషకు సమస్యలతో కూడిన వినతి పత్రంఇవ్వడం జరిగిందని ప్రభుత్వానికి ప్రతిపాదన పంపిస్తామని ఏఈ శాకీర్ తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ వాదినాయకులు కాలేబుమాదిగ, మాదిగ మహానాడు దర్శి నియోజకవర్గ ఇన్చార్జ్ గట్టుపల్లి ప్రసాద్, వైఎస్ఆర్ సీపీ నాయకులుఇత్తడి రమేష్, బాధితురాలు జక్కుల అనురాధ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కోటలో ప్రకంపనలు

- కామూరి గృహ ప్రవేశంలో టీడీపీ ఇన్‌ఛార్జ్ ముత్తుముల
- రాజన్న భోజనశాల ప్రారంభోత్సవానికి దూరంగా ఎమ్మెల్యే అన్నా, అసమ్మతి నేతలు
- హాజరైన సీనియర్ నేతలు బాలినేని, మాగుంట
- కానరాని జిల్లా మంత్రి సురేష్, వైవీ

కామూరి గృహ ప్రవేశంలో ఎమ్మెల్యే అన్నా

వైసీపీ నాయకుడు కామూరి గృహప్రవేశములో టిడిపి ఇన్ఛార్జిముత్తుముల

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : గిద్దలూరు వైసీపీ రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. అసమ్మతి రాజకీయాలు రోజు రోజుకు సంక్లిష్టతను సృష్టిస్తూ, సరికొత్త రూపాన్ని తీసుకుంటున్నాయి. ఒకింత గందరగోళానికి గురవుతూనే..స్పష్టమైన సంకేతాలు ఇస్తున్నాయి. సీనియర్ నాయకులూ ఆజ్యం పోస్తున్నట్లుగానే కనిపిస్తోంది. తాజా పరిణామాలకు వైసీపీ లోని అసమ్మతి కీలకనేత కామూరి రమణారెడ్డి కొమరోలులో నిర్వహించిన నూతన గృహ, రాజన్న భోజనశాల ప్రారంభోత్సవ కార్యం వేదికగా నిలిచింది.

రాంబాబు బాటలో నాయకులు :- వైసీపీ సీనియర్ నేతలు బాలినేని శ్రీనివాసులరెడ్డి, మాగుంట శ్రీనివాసులరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులూ చాలా మంది ముఖం చాటేశారు. స్వాగతం పలకడానికే పరిమితమయ్యారు. గృహ ప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాంబాబు రాజన్న భోజన శాల ప్రారంభోత్సవానికి దూరంగా వున్నారు. ఇదే మార్గాన్ని కాస్త అటు ఇటుగా అసమ్మతి ఆశవాహ నాయకులు అనుసరించారు. తాను హాజరు కాబోనని ఆదివారం ఉదయమే ఐ వి రెడ్డి సోషల్ మీడియా వేదికగా ప్రకటించేశారు. బాలినేని, మాగుంటలకు బెస్తవారిపేట జంక్షన్ వద్ద స్వాగత ఏర్పాట్లు చేయగా.. అక్కడికి కాస్త ముందుగా ఉన్నా రావిపాడు రోడ్ వద్ద పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆహ్వానం పలికి సర్దు కున్నారు. జంక్షన్ వద్ద స్వాగతం పలికిన వెంకటేశ్వర రెడ్డి కొమరోలు చేరలేదు. నల్లగుంట్ల వద్ద ఆహ్వానం పలికిన గిద్దలూరు మాజీ ఎంపీపీ కడప వంశీధర్ రెడ్డి అక్కడి నుండి తిరుగు ప్రయాణమయారు. పది రూపాయల డాక్టర్ బ్రహ్మానందరెడ్డి, కందుల గౌతమ్ నాగిరెడ్డి కామూరి చేయి కలిపి చాలించుకున్నారు. ఇలా అసమ్మతి, ఆశావాహ నాయకులు రాంబాబు బాటను అనుసరించారు. ఈ పరిణామం రాంబాబు పట్ల వారి ఆలోచనల మార్పునకు సంకేతమా ? కామూరి నాయకత్వానికి విభేదాల సూచికనా? అనేవి స్థానికంగా తొలుస్తున్న ప్రశ్నలు.

రాజకీయ కయ్యం - బంధువుల నెయ్యం :- ఒక వైపు రాజకీయంగా వెంట ఉంటామన్నవారు సైడైపోగా..మరో వైపు రాజకీయ వైరి నాయకుడు టీడీపీ ఇంచార్జి ముతుముల అశోక్ రెడ్డి కామూరి గృహ ప్రవేశంలో కనిపించారు. కామూరికి దగ్గర బంధువు కావడం వల్లే ఆయన హాజరయ్యారని సమర్ధకులు చెబుతున్నారు. ఎమ్మెల్యే రాంబాబుకు వ్యతిరేకంగా అటైనా..ఇటైనా తమ సామాజిక తరగతికి చెందిన వారిని ఎమ్మెల్యే గా గెలిపించుకోవాలని జరిగిందంటున్న తీర్మానానికి ఇది రాజకీయ సంకేతంగా విశ్లేషణలు వినిపిస్తున్నాయి. విశిష్ట రాజకీయ ప్రాధాన్యం సంతరించుకున్న ఈ కలయిక వైసిపిలోని కలహాల కాపురానికి పరాకాష్టగా వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

సీనియర్ల చిత్రాలు :- నియోజకవర్గ వైసీపీలో లుకలుకలు తారాస్థాయిలో వున్నాయి. రెడ్డి, నాన్ రెడ్డి పేరుతో వైసీపీ వోటర్లో చీలిక దిశగా అవి చేరాయి. సామాజికంగా చర్చనీయాంశంగా ఉన్న ఈ మార్పు పార్టీ సీనియర్లకు తెలియంది కాదు. సరి చేయాల్సిన వారే సమస్యకు ఆజ్యం పోస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మరో వైపు జిల్లా మంత్రి ఆదిమూలపు సురేష్, సీనియర్ నేత వైవీ సుబ్బారెడ్డి ఛాయలు ఈ కార్యక్రమంలో కనిపించలేదు. కామూరి ఆహ్వానం వారిని పలకరించిందో! తెలీదు. ఈ పరిణామాన్ని వైసీపీ లోని రెండు శిబిరాలకు నిదర్శనంగా చెబుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండలములోని సోమేపల్లి రోడ్డు వద్ద బైక్ అదుపుతప్పి తోమాటి కోటి 30 మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం తెల్లవారుజామున కోటి అనే వ్యక్తి త్రిపురాంతకం నుండి వేల్లంపల్లి బయలుదేరాడు. ఈ క్రమంలో సోమేపల్లి అడ్డరోడ్డుకు చేరుకునే సమయానికి తను వెళ్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడిపోయాడు. ఈ క్రమంలో కోటి తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. తోటి ప్రయాణికులు 10 కు సమాచారం అందించడంతో 108 సిబ్బంది పరీక్షలు నిర్వహించి మృతి చెందినట్లు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న యస్ ఐ సుమన్ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కోటి మృతి చెందాడని తెలుసుకున్న కుటుంబ సభ్యులు మృతదేహం వద్దకు చేరుకొని గుండెలు పగిలేలా రోధించారు.

విద్యతోనే సమాజాభివృద్ధి.

హెచ్ఎం ఎం సుధాకర్.

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రమైన తర్లుపాడు లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 16 మంది పేద విద్యార్థులకు బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్, విద్యా సామాగ్రిని సంస్థ చైర్మన్ చాంద్ బాషా, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ముతోజు సుధాకర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు సుధాకర్, సంస్థ డైరెక్టర్ జి శ్రీనివాసులు సంయుక్తంగా మాట్లాడుతూ విద్యతోనే సమాజాభివృద్ధిసాధ్యమవుతుందని ప్రతి నెల బిగ్ హెల్ప్ సంస్థ వారు పేద విద్యార్థులు గుర్తించి వారి విద్యాభివృద్ధికి ఆర్థికంగా మరియు వస్తురూపేనా తోడ్పడుతున్నందుకు వారిని అభినందించారు. విద్యార్థిని విద్యార్థులు విద్యలో రాణించి భవిష్యత్తులో ఎంతోమంది పేద విద్యార్థులకు, సమాజ సేవకు తోడ్పడి, పాఠశాలకు, కన్న తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ గోసు శ్రీనివాసులు, చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ఉగ్ర ఆధ్వరంలో యువగళం సంఘీభావ పాదయాత్ర

విశాలాంధ్ర-కనిగిరి : యువగళం సారధి నారా లోకేష్ చేపడుతున్న పాదయాత్ర 200 రోజులకు చేరిన నేపథ్యంలో సంఘీభావ పాదయాత్ర గురువారం జరుగుతుందని తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కష్టాలు, సమస్యలు తెలుసుకుంటూ యువగళం పాదయాత్ర దిగ్విజయంగా సాగుతోంది. ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ఆటంకాలు ఎదురైనా లోకేష్ పాదయాత్ర కొనసాగు తూనే ఉంది. జనవరి 7న కుప్పంలో ప్రారంభమైన ఈ పాదయాత్ర 8 జిల్లాల్లో 77 నియోజకవర్గాల్లో 2710 కిలోమీటర్లు సాగింది. ఈ పాదయాత్ర చేపట్టి 200 రోజులు అవుతున్న నేపథ్యంలో కనిగిరిలో సంఘీభావంగా యువ గళం పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్ర అమరావతి గ్రౌండ్స్ నుంచి చాకిరాల వద్ద గల టిడ్కో ఇండ్ల సముదాయం వరకు సాగు తుందన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిశీలకులు గంగోడు నాగేశ్వరరావు, టీడీపీ శ్రేణులతో కలసి ఈ పాదయాత్రలో పాల్గొననున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి టీడీపీ శ్రేణులు భారీగా తరలివచ్చి యువగళం సంఘీభావ పాద యాత్రను విజయవంతం చేయవలసినదిగా కోరారు.

దస్తావేజులేఖర్ల పెన్ డౌన్

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : రిజిస్టర్ రిజిస్ట్రేషన్ కి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్డు ఫ్రేమ్ 2.0కు నిరసనగా నాగులప్పలపాడు మండలంలోని అమ్మనబ్రోలు సబ్ రిజిస్టర్ కార్యాలయ పరిధిలోని దస్తావేజు లేఖరులు రెండో రోజు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. గత రెండు రోజుల నుండి పెన్‌డౌన్ కార్యక్రమాన్ని దస్తావేజు లేఖరులు పాటిస్తున్నారు. ప్రజల సహకరించి ప్రభుత్వము దస్తావేజులేఖరుల పైన చేస్తున్న కుట్రను గమనించి తమకు న్యాయం జరిగే విధంగా సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆళ్ల నాగభూషణం పాండు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

భారాలకు వ్యతిరేకంగా సమరభేరి

విశాలాంధ్ర-దొనకొండ: అధిక ధరలు, విద్యుత్ చార్జీలు, నిరుద్యోగం, వ్యవసాయ సంక్షోభం వంటి ప్రజా సమస్యలను విస్మరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించేందుకు సమరభేరికి సిద్ధం కావాలని సీపీయం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు పిలుపు నిచ్చారు. మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య అధ్యక్షతన సీపీయం కార్యకర్తల సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ చెట్టు ఎక్కిన ధరలను చేతిలోకి తెస్తానని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని 2022 నాటికి రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని మోడి చెప్పిన మాటలు నీటి మూటలు అయ్యాయని అన్నారు. గ్యాస్ సిలిండర్ ధర రూ.1200 పెంచి ఎన్నికల ముందు రూ.200 తగ్గించి ఆడపడుచులకు కానక ఇచ్చినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. 2014-19 మధ్యలో వాడిన కరెంటుకు ఇప్పుడు చార్జీలు వసూలు చేయటం దిక్కుమాలిన పాలకులకే చెల్లిందన్నారు. ఈ విధానాలను ప్రతిఘటిస్తూ ప్రజలు ఉద్యమాల్లోకి రావాలని పిలుపు నిచ్చారు. కార్య క్రమంలో సీపీయం నాయకులు కర్నా హనుమయ్య, అనిల్, కిరణ్, ఫ్రాన్సీస్, ప్రభాకర్, దాసు తదితరులు పాల్గొన్నారు.

రిజిష్టర్ దస్తావేజు పోయినది

చమిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, తండ్రి యోగిరెడ్డి, అనే నేను ప్రకాశం జిల్లా, దరిశి మండలం, దరిశి నగర పంచాయితీ పరిధిలోని కొత్తపాలెంలోని మాఇంటి వద్ద నుండి దరిశి గడియార స్తంబం సెంటరుకు **తే17-08-2023దీన** నేను నడుచుకొని వస్తుండగా మార్గ మధ్యములో నా తాలూకు నా ఆస్తికి సంబంధించిన నా దగ్గర వున్న ఒరిజనల్ దస్తావేజులు అనగా దస్తావేజు **నెం.1508/2020 రః** గల దస్తావేజు జారిపోయినవి. కావున ఎవరికైనా దొరికినచో పై అడ్రస్‌కుగాని లేదా కింద సెల్ నెంబరుకు అందజేయగలరు. **సెల్ : 9848150740**

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ కట్టండి

కరపత్రాలతో ప్రచారం చేస్తున్న సీపీఎం నాయకులు రాయలమాలకొండయ్య

విశాలాంధ్ర-వెలిగండ్ల : కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సీపీఎం మండల కార్యదర్శి రాయల మాలకొండ అన్నారు. బుధవారం మండలంలోని వివిధ ప్రాంతాలలో నిరుద్యోగము , విద్యుత్ చార్జీలు, అధిక ధరలకు వ్యతిరేకంగా ఆగస్టు 30 నుండి సెప్టెంబర్ 4 వరకు జరుగు సమరభేరి జయప్రదం కోరుతూ వెలిగండ్ల మండల కేంద్రంలో సమర బేరి కరపత్రాలు పంపిణీ మోడీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను, ధరలను అదుపు చేయటంలో ఘోరంగా విఫలమైందని, గ్రామీణ ప్రాంతంలో పేదలకు ఆశగా ఉన్న ఉపాది హామీని వామపక్షాల కృషి వల్ల సాధించుకున్నారని దానికి నిధులు తగ్గించి కోత కోస్తున్నారని వారన్నారు, మతోన్మాద మోడీ ప్రభుత్వానికి అదాని, అంబానీ వంటి కార్పొరేట్ల ప్రయోజనాలు తప్ప దేశ ప్రజలు కష్టాలు పట్టడం లేదని వారన్నారు, మోడీ భజనలో తరిస్తు, ఏపీ ప్రభుత్వము ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని, వ్యవసాయ పంపు చెట్లకు మీటర్లు బిగిస్తున్నారని, ఇళ్లకు స్మార్ట్ మీటర్లు పెడుతున్నారని వీటన్నిటి మీద పేద ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అవి తక్షణమే ఉపసంహరించి కోవాలని వర్షాలు లేక ఖరీఫ్ సీజన్ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారిని ఆర్థికంగా ఆదుకోవాలనివారన్నారు, ఈ సమరభేరి ప్రచార ఆరు రోజులకార్యక్రమంలో సంతకాల సేకరణ, సచివాలయాల విద్యుత్ బిల్లులపై నిరసన అర్జీల సమర్పణ, నిరుద్యోగులవ్యతిరేక నిరసనలు, మండలకార్యాల వద్ద ధర్నాలు జయప్రదం చేయాలని వారు కోరారు.

నేటి నుండి ఎంపి మాగుంట జిల్లాలో పర్యటన

విశాలాంధ్ర-ఒంగోలు: ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి ఈనెల 31, సెప్టెంబర్ 1,2 తేదీలలో జిల్లాలో పర్యటించ నున్నారు. ఈనెల 31వ తేదీన టంగుటూరు మండలం వల్లూరు గ్రామంలోని శ్రీ వల్లూరమ్మ దేవాలయంలో వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, మాగుంట రాఘవరెడ్డితో కలసి పూజా కార్యక్రమంలో పాల్గొంటారు.అనంతరం తన కార్యాలయంలో కార్యకర్తలకు, ప్రజలకు అందు బాటులో ఉంటారు. సెప్టెంబర్ 1వ తేదీన ఉద యం 9.30 ఒంగోలులో హౌసింగ్ బోర్డులోని కేంద్రీయ విద్యాలయంలో కంప్యూటర్ లాబ్ ప్రారంబోత్సవం కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 5.30 టంగుటూరు మండలంలోని తేటుపురం గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంటు ప్రారంబోత్సవం కార్యక్రమంలో పాల్గొంటారు.ఆ తర్వాత సాయంత్రం 7 గంటల నుండి ఒంగోలులోని తన కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. 2వ తేదీన ఉదయం 10.30 ఒంగోలులో మంగమూరు బైపాస్ సెంటర్ దగ్గరలోని వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరుగు మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొంటారు. 11 గంటలకు ఒంగోలులో జువెట్ బాప్టిస్ట్ మెమోరియల్ చర్చి సెంటర్ వద్దగల మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై. ఎస్. రాజశేఖర రెడ్డి విగ్రహానికి పుష్పమాలంకరణ కార్యక్రమంలో పాల్గొంటారు.అనంతరం 11.30 దొనకొండ మరియు యర్రగొండపాలెంలో గ్రామాలలో పలు కార్యక్రమాలలో పాల్గొంటారు.

మహిళల ఆర్థిక ఎదుగుదలకు కృషి చేయాలి

ఏపీఎం రమేష్ బాబు

విశాలాంధ్ర-మార్కాపురం : మహిళల ఆర్థిక ఎదుగుదలకు డిఆర్డిఏ వైయస్సార్ క్రాంతి పదం సిబ్బంది కృషి చేయాలని ఆయన కోరారు. స్థానిక ఎస్సీ బీసీ కాలనీలోని డ్వాక్రా బజార్లో బుధవారం మండల మహిళా సమాఖ్య వార్షిక మహాసభ ఏపిఎం రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ సమైక్య సంఘాల ప్రతి నిధులతో వైయస్సార్ క్రాంతి పథం లో ప్రభుత్వం చేపడుతున్న వివిధ పథకాల గురించి వారికి వివరించారు. గ్రామ సంఘాలలో గ్రామ సమైక్య ప్రతినిధుల బాధ్యతలను కర్తవ్యాలను వారికి తెలియజేశారు. స్వయం సహాయక సంఘాల బలోపేతానికి కృషి చేయాలని, సభ్యులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించే విధంగా వారికి అవగాహన కల్పించాలని కోరారు. మండల మహిళ సమాఖ్య ప్రతినిధులను గ్రామ సమాఖ్య సంఘాల ప్రతినిధులు ఎన్నుకున్నారు. ఈ కార్య క్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు చుట్ల జయమ్మ, స్త్రీ నిధి మేనేజర్ సులోచన, సీసీ మనోకుమారి, అకౌంటెంట్ నాగమణి, ఎల్ సి నాగభూషణం, మండల మహిళా సమాఖ్య కమిటీ ప్రతినిధులు, గ్రామ సమాఖ్య సంఘాల ప్రతి నిధులు, వివో ఏలు పాల్గొన్నారు.

వాలంటీర్ మోసం..!

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు :- వాలంటీర్ మోసం చేసి మృతి చెందిన ఓ డ్వాక్రా మహిళ బీమా సొమ్మును తెలివిగా కొట్టేసిన సంఘటన మండలంలోని కనపర్తి గ్రామంలో జరిగింది. బాధితులు కథనం మేరకు కనపర్తి గ్రామానికి చెందిన చాట్ల నాగేంద్రం డ్వాక్రా గ్రూపు సభ్యు రాలు. ఆమెకు భర్తతో సంబంధం లేకపోవ డంతో కనపర్తిలోని తల్లిదండ్రుల దగ్గర నివాసం ఉంటున్నారు. ఆమె కొన్నాళ్లుగా అనా రోగ్యంతో బాధపడుతున్నారు. ఆరోగ్యం బాగాలేని నాగేం ద్రం ఇటీవల మరణించడంతో తహసిల్దార్ కార్యాలయం నుంచి ఆమె డెత్ సర్టిఫికెట్‌ను వాలంటీర్ దివ్య తీసుకొని మండల వెలుగు కార్యాలయానికి అందించారు. దాంతో బీమా సొమ్ము వాలంటీర్ భర్త కిషోర్ ఖాతాకు జమ య్యాయి. విషయం తెలుసుకున్న నాగేంద్రం సోదరుడు చాట్ల పుల్లయ్య వాలంటీర్ చేసిన మోసంపై స్థానిక ఎండిఓ జయ మణితో పాటు జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందించి వాలంటీర్‌తో పాటు సచివాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

లంగాకర్షక బుట్టలు పంపిణీ

విశాలాంధ్ర-కురిచేడు : మండలములోన దేవ కనకొండ గ్రామ రైతు భరోసా కేంద్ర పరిధిలో పత్తి సాగు చేసిన రైతులకు ఆత్మ ఫార్మర్ ఓరి మెంటేడ్ పథకము 2023-24 సంవత్సరము కింద ఒంగోల్ జల వనరుల కేంద్రం గులాబీ రంగు పురుగు ఉత్పత్తి నివారిం చుటకు లింగా కర్షణ బుట్టలను రైతులకు బుధవారం ఉచి తంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి పి మధు బాబు, డిఆర్సి వ్యవసాయ అధికారులు ఏ శైలజ రాణి, వివి శేషమ్మ రైతులు రైతులు పాల్గొన్నారు.

టీటీడీ ధర్మకర్తల పాలక మండలి సభ్యులుగా శిద్దా సుధీర్ కుమార్ ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : టీటీడీ ధర్మకర్తల పాలక మండలి సభ్యులుగా సుధీర్ కుమార్ బుధవారం ఉదయం శ్రీవారి ఆలయంలో పదవీ ప్రమాణస్వీకారం చేశారు. వారి ఆలయంలోని గరుడాళ్వార్ సన్నిధిలో టీటీడీ అధికారులు శిద్దా సుధీర్ కుమార్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా వచ్చిన శిద్దా సుధీర్ కుమార్ మహాద్వారం వద్ద టీటీడీ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం శిద్దా సుధీర్ కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆ తరువాత శ్రీ వకుళామాత, శ్రీ విమాన వేంకటేశ్వరస్వామి, సబేరా, శ్రీభాష్యకార్ల సన్నిధి, శ్రీ యోగ నరసింహస్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టీటీడీ ఈవో శ్రీవారి తీర్థప్రసాదాలు, చిత్రపటం అందించారు. అలిపిరిలోని సప్త గోప్రదక్షిణ మందిరాన్ని దర్శించి గో పూజలో పాల్గొని పాదాల మండపంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. తిరుమలలో శ్రీవరాహ స్వామిని కూడా దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు,ఎమ్మెల్యే చెవిరెడ్డి జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కడప రాజు పల్లిలో బాలుడిపై లైంగిక దాడి చేసిన యువకుడు అరెస్టు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండలంలోని కడప రాజు పల్లి గ్రామంలో బాలుడుపై లైంగిక దాడి చేసిన యువకుడిని అరెస్టు చేసినట్లు మార్కా పురం డిఎస్పి జి వీర రాఘవరెడ్డి తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ కడప రాజు పల్లి గ్రామానికి చెందిన మాండ్ల శ్రీను అనే యువకుడు సోమవారం రాత్రి 9 గంటలకు. పెళ్లి వద్ద ఉన్న 11 ఏళ్ల బాలుడిని ముద్దాయి బలవంతంగా తీసుకెళ్లి అతనిపై లైంగిక దారి చేయడంతో ఎలకపాటి వెంకటమ్మ, ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తూ ముద్దాయిని అరెస్ట్ చేసినట్టు తెలిపారు.

టీడీపీ అధ్యక్షులు బోనేని వేంకటేశ్వర్లు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని నాగిరెడ్డిపల్లె గ్రామం, ఎస్సీ కాలనికి చెందిన బైళ్ళ చెన్నకృష్ణయ్య కంటి చూపు సరిగ్గా కనిపించక బాధపడుతున్నారు. కంటికి ఆపరేషన్ చేయించుకోవటానికి తగిన ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు ఆ వ్యక్తికీ రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం అందించిన బోనేని వేంకటేశ్వర్లుకి హృదయపూర్వక ధన్యవా దములు తెలియచేశారు. పందనబోయిన భూపాల్, మహేష్, కటారు బాలరాజు, పాల్గొన్నారు.

జీవన ఎరువులు ఎంతో శ్రేష్ఠం

విశాలాంధ్ర-దొనకొండ: జీవన ఎరువులు వాడకం ఎంతో శ్రేష్ఠమని జిల్లా వన రుల కేంద్రం వ్యవసాయాధి కారులు శైలజారాణి, శేషమ్మ తెలిపారు. మండలంలోని చందవరం, ఆరవల్లిపాడు గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి ఎన్.లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఫార్మర్ ఓరియెంటెడ్ పథకం కింద జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారులు 30 మంది రైతులకు ఉచితంగా గులాబి రంగు పురుగు లింగాకర్షణ బుట్టలు మరియు జీవన ఎరువులు పంపిణీ చేశారు. 40 రోజుల ప్రత్తి పంటలో లింగాకర్షణ బుట్టలు పంట పైన అడుగు ఎత్తులో పెట్టడంతో మగ రెక్కల పురుగు పురుగులు పడి చనిపోతాయన్నారు. జీవన ఎరువులైన పీఎస్‌బీ మరియు అజోస్పిరిల్లంను 200 కేజీలు బాగా మగ్గిన పశువుల ఎరువుతో కలిపి వరి నాటిన మూడు రోజుల్లో వేయాలన్నారు. భూమిలో ఉన్న భాస్వరం మొక్కకు అందుబాటులోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు ధన్‌రాజ్, సురేంద్ర, రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 4న పెద అలవలపాడు ఉప సర్పంచ్ ఎన్నిక

విశాలాంధ్ర-పీసీపల్లి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమీషన్ విజయవాడ ఉత్తర్వులు మేరకు మండలంలో ఖాళీగా ఉన్న ఉప సర్పంచ్ పదవులను సెప్టెంబర్ 4 తేదీన ఎన్నుకోవడం జరుగుతుంది అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. సెప్టెంబర్ 4వ తేదీ ఉదయం 11 గంటలకు మండలంలోని ఖాళీగా ఉన్న పెద అలవలపాడు పంచాయితీ ఉపసర్పంచ్‌ను పంచాయతీ కార్యాలయం నందు సమావేశం ప్రిసైడింగ్ అధికారి సమక్షంలో ఏర్పాటుచేసి సమావేశం నిర్వహించి ఉప సర్పంచ్ ను ఎన్నుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

వివాహ వేడుకల్లో పారిశ్రామిక కోటపాటి జనార్దన్

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని పాబోలు వారి పల్లె గ్రామానికి చెందిన మల్లవరపు శ్రీనివాసరెడ్డి కుమార్తె నేలవేణి వివాహ మహోత్సవ వేడుకలు బుధవారం జరిగాయి. పారిశ్రామికవేత్త, కనిగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కోటపాటి జనార్దన్ వివాహ వేడుకల్లో పాల్గొని వధువు నేరవేణిని ఆశీర్వదించారు. మాజీ ఎంపీపీ ఆవుల నాగేశ్వరరావు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు చౌదరి, కోటిరెడ్డి, కోట చిన్న వెంకటేశ్వర్లు, గొల్ల వీరబాబు, పోక వినోద్ తదితరులు పాల్గొని వధువును ఆశీర్వదించారు.

క్రీడలతోనే మానసిక వికాసం

విశాలాంధ్ర-టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరులో జరిగిన కొండేపి కాన్స్టెన్సీ లెవల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ని టంగుటూరు హైస్కూల్లో మొట్టమొదటిసారిగా ప్రారంభించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రకాశం జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ వనజ మేడం హాజరై క్రీడల యొక్క ప్రాముఖ్యత గురించి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో కొండేపి నియోజకవర్గ స్పోర్ట్స్ కాంప్లెక్స్ కోఆర్డినేటర్ తుల్లిబిలి అశోక్ బాబు మాట్లాడుతూ ఎన్ని సంవత్సరాలు ఏ గవర్నమెంట్‌లో కూడా ఫిజికల్ ఎడ్యుకేషన్ కూడా విద్యావస్థలో భాగమని గమనించలేదు కానీ ఈ యొక్క ప్రభుత్వం క్రీడలు తప్పనిసరిగా విద్యార్థులకు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక వికాసాన్ని కలిగిస్తాయని ఒక మంచి క్రీడాకారుడు మంచి పౌరుడుగా ఎదగడానికి వారు చెప్పినట్లు ఆరోగ్యవంతుడు అంటే శారీరకంగా మానసికంగా సామాజికంగా అన్ని విధాలుగా అందరితో కలిసి మెలిసి జీవించగలిగేటటువంటి పరిపూర్ణమైన వ్యక్తిత్వాన్ని ఇవ్వగలిగేది క్రీడలని కోఆర్డినేటర్ టి అశోక్ బాబు తెలిపారు.

బద్వీడు చెర్లోపల్లి వాసికి డాక్టర్ ఆఫ్ డివినిటీ అవార్డు

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలంలోని బద్వీడు చెర్లోపల్లి గ్రామానికి చెందిన రెవరెండ్ డాక్టర్ కిన్నెర రామ్ ప్రసాద్‌కు ఇ.సి.ఐ. సంఘములో చేసిన సేవా పరిచర్యలను గుర్తించిన న్యూ లైఫ్ థియోలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ వారు డాక్టర్ ఆఫ్ డివినిటీ అవార్డును ప్రధానం చేసి నట్లు ఆయన తెలిపారు. మదర్ తెరిసా జన్మదినం పురస్కరించుకొని శనివారం ఈ అవార్డును హైదరాబాదులోని రవీంద్రభారతి ఆడిటోరియంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని అవార్డు గ్రహీత ప్రసాద్ అన్నారు. ఈయనకు పలువురు మండల ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

గిడుగు పురస్కారం అందుకున్న గాదంశెట్టి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : తెలుగు భాషా ప్రేమికుడు, తెలుగు ఉపాధ్యాయులు గాదం శెట్టి శ్రీనివాసులు రాష్ట్రస్థాయి గిడుగు సత్కారం అందుకున్నారు తెలుగు భాష పై అనేక అవార్డులు, నగదు బహుమతులు, సేవా పురస్కారాలు, ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకొని తెలుగు భాషాభివృద్ధికి ఎనలేని చేస్తున్న నాగులుప్పలపాడు మండలం ఈదుమూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న గాదంశెట్టి శ్రీనివాసులను తెలుగు భాష ఉద్యమానికి ఆయన చేసిన కృషికి గాను ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు అధికార భాషా సంఘం అధ్యక్షులు పి విజయబాబు స్థానిక ఎమ్మెల్యే విష్ణు గాదంశెట్టి శ్రీనివాసులను గిడుగు సత్కారంతో ఘనంగా సన్మానించారు.

బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గంలోని క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జ్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 1వ తేదీ నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం శ్రేణులకు పిలుపునిచ్చారు.ప్రతీ గ్రామంలో బూత్ ఇన్‌ఛార్జ్ పార్టీ ప్రవేశ పెట్టిన మినీ మ్యానిఫెస్టోలోని అంశాలను ఓటర్లకు వివరించాలని, ప్రతీ బూత్ బాధ్యత బూత్ ఇన్‌ఛార్జ్‌లదే అని, యూనిట్, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ లు, మండల నాయకత్వంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వైసీపీ పాలనలో విసుగెత్తిన ప్రజలు తెలుగుదేశం పాలన కోసం ఎదురు చూస్తున్నారని,ప్రతీ తెలుగుదేశం కార్యకర్త అప్రమత్తంగా ఉంటూ,వైసీపీ కుయుక్తులను తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాలకు చెందిన టీడీపీ పార్టీ మండల, గ్రామ పంచాయతీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలి

-జనసేన పార్టీజిల్లా అధ్యక్షులు రియాజ్ పిలుపు

ఒంగోలు పోటో:21: మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రియాజ్

విశాలాంధ్ర-ఒంగోలు: జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జిల్లా వ్యాపితంగా సెప్టెంబర్ 2వ తేదీన ఘనంగా నిర్వహించాలని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ పిలుపునిచ్చారు. ఒంగోలు లోని జనసేన పార్టీ కార్యాలయం లో సెప్టెంబర్ 2న ఒంగోలు లో జరగబోయే జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకలు గురించి ప్రెస్‌మీట్ ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ రియాజ్ గారు మాట్లాడుతూ ఈసారి ఒంగోలులో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరపబోతున్నామని ఉదయం 8గంటలకు ఒంగోలు లోని జనసేన పార్టీ కార్యాలయం లో కేక్ కట్ చేసి జెండా ఆవిష్కరణ చేయడం జరుగుతుంది అని అలానే 9గంటలకు వల్లూరుమ్మ గుడిలో పవన్ కళ్యాణ్ గారి మీద పూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని అలానే 9:30 కీ కొండమిట్ట రాజపానగల్ రోడ్ లో కార్యకర్తల సమక్షంలో లో భారీ కేక్ కట్ చేయడం జరుగుతుంది అని ఆ తర్వాత 9:40 కొత్తమార్కెట్ ఎదురు గల రెడ్ క్రాస్ లో రక్త దాన శిబిరం ప్రారంభించడం జరుగుతుందని, అలానే ఆ తర్వాత 12:30 గంటలకు కొత్త మార్కెట్ దగ్గర భవన కార్మికులతో కలిసి భోజనం చేయడం జరుగుతుందని, ఆ తర్వాత 1:30 రిమ్స్ లో రోగులకు భోజనం పంపిణీ చేయడం జరుగుతుందని ఆ తర్వాత 3 గంటలకు చంద్రయ్య నగర్ లోని లైన్స్ స్కూల్లో దివ్యాంగులకు నిత్యవసరాలు అందజేయడం జరుగుతుందని, ఆ తర్వాత ఒంగోలు నగరం లోని పేస్, రైస్, క్విజ్ కాలేజ్ వద్ద విద్యార్థుల సమక్షంలో లో కేక్ కట్ చేయడం జరుగుతుంది.

బూత్ స్థాయి నుండి కాంగ్రెస్‌ను జయప్రదం చేయాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఈదా

సమావేశంలో మాట్లాడుతున్న సుధాకర్‌రెడ్డి

విశాలాంధ్ర-ఒంగోలు :కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తెచ్చేలా పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఒంగోలు అసెంబ్లీ నియోజక సమన్వయకర్తల సమావేశాన్నీ జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర రెడ్డి అధ్యక్షతన ఒంగోలు డీసీసీ కార్యాలయంలో నిర్వహించారు.ఈసందర్భంగా ఒంగోలు నియోజకవర్గంలోని ఒంగోలు నగర కార్పొరేషన్ పరిధిలోని 45 డివిజన్ లకు 5 మంది సమన్వయకర్తలను ఇంచార్జ్ లుగా నియమించారు . ఒంగోలు రురల్ మండలానికి 3 సమన్వయకర్తలను , కొత్తపట్నం మండలానికి 4 మంది సమన్వయకర్తలను నియమించారు .సిటీ లోని అన్ని డివిజన్ లలో ,2 మండలాలలోని గ్రామాలలో పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతంచేసి 2024 ఎన్నికలకు సమాయత్తం చేయాలని పిలుపునిచ్చారు . రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని , రాష్ట్రాన్ని సాండ్ ,ల్యాండ్ , మైన్ ,వైన్ మాఫియాల గుప్పిట్లో పెట్టి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని రాబోయే ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి సిద్ధంగా వున్నారని తెలిపారు.

సంఘీభావ పాదయాత్రలో పాల్గొనండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా లోకేష్ చేపట్టిన యువగలం పాదయాత్ర 200 రోజులు చేరుకున్నందున కనిగిరి లోని అమరావతి గ్రౌండ్స్ నుండి తిట్టుకో ఇండ్ల వరకు జరుగునున్నందున కనిగిరి నియోజకవర్గం తెలుగుదేశం ఇంచార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సారథ్యంలో నిర్వహిస్తున్న ఈ పాదయాత్ర సాయంత్రం 4:30కు ప్రారంభమవుతుందని మండకంలోని తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి కోరారు ఈ క్రమంలో ఉదయం తొమ్మిదిన్నర గంటలకు భవిష్యత్తు గ్యారంటీ 45 రోజుల సన్నాహ సమావేశం నిర్వహిస్తున్నందున ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిశీలకులు గొంగోడు నాగేశ్వరరావు పని ఉంటారని తెలిపారు.

భైరవ కోనలో అభివృద్ధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : జిల్లా లోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రం పర్యాటక కేంద్రమైన భైరవకోనలో అయ్యలూరివారిపల్లి సర్పంచి ముత్యాల భారతి నారాయణరెడ్డి దంపతులు గోశాలకు బుధవారం భూమిపూజ చేశారు. అదే విధంగా బేరి వివేకానందరెడ్డి సౌఖ్యశ్రీ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం భైరవకోనలో స్త్రీలు దుస్తులు మార్చుకునేందుకు రూములు కట్టించడం జరిగింది. బేరి దంపతులు జ్ఞాపకార్థం వారి కుమారుడు బేరి వివేకానందరెడ్డి సౌఖ్యశ్రీ, అయ్యలూరివారిపల్లి సర్పంచి ముత్యాల భారతి నారాయణరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, నారాయణస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు చెరుకుపల్లి రాధాకృష్ణరెడ్డి, బేరి వివేకానందరెడ్డి, చోడా రవిచంద్రారెడ్డి, దుగ్గిరెడ్డి కృష్ణారెడ్డి, భూమిరెడ్డి మోహన్‌రెడ్డి, బసిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ముత్యాల రమణారెడ్డి, మండల వైసీపీ అధ్యక్షులు భువనగిరి వెంకటయ్య, వైసీపీ నాయకులు పోకల రమణారెడ్డి, నారా యణరెడ్డి, వెంకటరామిరెడ్డి, ముత్యాల నారాయణరెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పసుపులేటి పాపారావుకు డాక్టరేట్ ప్రధానం

విశాలాంధ్ర-ఒంగోలు : తెలుగు రాష్ట్రాలలో ప్రముఖ మానసిక వికాస నిపుణులుగా పేరు గడించిన పసుపులేటి పాపారావు కు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పట్టేటి రాజశేఖర్ బుధవారం డాక్టరేట్ డిగ్రీ ప్రదానం చేశారు. యూనివర్సిటీ ఆవరణలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో డాక్టరేట్ ప్రదానం చేసిన పాపారావును అభినందించారు. ఒంగోలు పీజీ సెంటర్లో ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కు అసిస్టెంట్ ప్రొఫెసర్, గైడ్ - రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్. ఏ. అమృతవల్లీ దేవి పర్యవేక్షణలో లి"ఎ స్టడీ ఆన్ ఏమోషనల్ ఇంటలిజెన్స్ అండ్ అకడమిక్ స్ట్రెస్ యమాంగ్ ఇంటర్మీడియట్ స్టూడెంట్స్"లి (ఇంటర్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల పై విద్యాపరంగా ఒత్తిడి, భావోద్వేగ మేధస్సు) అనే పరిశోధనకు పీహెచ్డీ డిగ్రీ పొందారు. అన్నామలై విశ్వవిద్యాలయం నుండి ఎం.ఏ హిస్టరీ, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ఎం.ఈడీ, మద్రాస్ విశ్వవిద్యాలయం నుండి ఎమ్మెస్సీ సైకాలజీ తో పాటు, వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఎం.ఫిల్ పూర్తి చేసి, రాష్ట్ర స్టేట్ ఎలిజిబుల్ టెస్ట్ లో క్వాలిఫై ఐన పసుపులేటి పాపారావు పలు కోచింగ్ సెంటర్లలో పని చేశారు. టి.ఆర్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాంట్రాక్ట్ లెక్చరర్ గా, వివేకానంద బి.ఈడీ కళాశాల లో సైకాలజీ లెక్చరర్ గా పని చేశారు. పలు పత్రికలలో వ్యాసాలు వ్రాసిన అనుభవం పసుపులేటి కి ఉంది. పసుపులేటి వ్రాసిన వివిధ ఆర్టికల్స్ వివిధ ప్రముఖ అంతర్జాతీయ జర్నల్స్ నందు ప్రచురించబడ్డాయి. ఈ సందర్భంగా పసుపులేటి పాపారావు ను అతని చిన్ననాటి స్నేహితులు, కుటుంబ సభ్యులు, పలువురు పరిశోధనా విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాపారావు కి అభినందనలు తెలిపారు. తనకు డాక్టరేట్ డిగ్రీ ప్రదానం చేసిన ఉపకులపతి ఆచార్య డాక్టర్ పట్టేటి రాజశేఖర్, రిజిస్ట్రార్ శ్రీమతి బి.కరుణలకు పసుపులేటి పాపారావు ధన్యవాదములు తెలిపారు.

ఖరీఫ్ సీజన్లో వేసిన పంటలకు ఇన్సూరెన్స్

వ్యవసాయ అధికారి పి మధుబాబు

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలో ఖరీఫ్ సీజన్లో వేసిన పంటలకు ఇన్సూరెన్స్ నమోదు సమయము నట్లు మండల వ్యవసాయ అధికారి పి మధుబాబు బుధవారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. మండలంలో ఖరీఫ్ సీజన్లో వేసిన పంటలకు సెప్టెంబరు నెల 15వ తేదీ లోపు రైతులందరూ మీ గ్రామాలలో ఉన్న రైతు భరోసా కేంద్రాలు సిబ్బందికి దరఖాస్తులు చేసుకుని దగ్గరను నమోదు చేయించుకోవాలని అన్నారు. పంటలు సూర్యవంశం నమోదు కొరకు రైతు ఆధార్ కార్డు పొలం పాస్ బుక్ బ్యాంక్ అకౌంటు వన్ బి తీసుకుని మీ గ్రామాలలో ఉన్న రైతు భరోసా కేంద్రాలలో ఉన్న వి ఏ ఏ లను కలిసి రైతు ఉంటేనే ఆ పంట నమోదు చేయడం జరుగుతుందని కనుక రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

హిజాబ్ జోలికి వస్తే వైసిపికి సమాదే...

విశాలాంధ్ర-ఒంగోలు : హిజాబ్ జోలికి వస్తే వైసీపీకి సమాధి కడతామని టిడిపి మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా ముస్టాక్ అహ్మద్ హెచ్చరించారు. స్థానిక గుంటూరు రోడ్డు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్టాక్ అహ్మద్ మీడియా సమావేశం నిర్వహించడం జరిగినది. నాయకులు మాట్లాడుతూ 28వ తేదీ నగరిలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటనలో ముస్లిం మహిళలను తీవ్ర అవమానం జరిగిందని, ముస్లిం మహిళలు బుర్కా, హిజాబ్ ను పరమ పవిత్రంగా భావిస్తారో వాటిని తొలిగిస్తేనే లోపలి అనుమతిస్తామని అనడం దారుణమైన విషయమని తెలియజేసారు. జగన్ మోహన్ రెడ్డి గారు మీకు తెలియదా ముస్లిం మహిళలు బుర్కా దరిస్తారని, సభకు పిలిపించి ముస్లిం మహిళలను అవమానిస్తారా.? ఎలక్షన్ టైంలో పోలింగ్ రోజు బుర్కాలు వేసుకొని మీకు ఓటు వేసి గెలిపిస్తే ఆ బుర్కాలు వేసుకొని వచ్చిన మహిళను అవమానిస్తారా? మీ ఆలోచన పనితీరు బాగోలేదు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ కపిల్ బాషా, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి అజీమున్నీసా, నియోజకవర్గ మహిళ నాయకులు ఆరిఫా, నగర మైనారిటీ సెల్ అధ్యక్షులు అజీస్, ముల్లా, పఠాన్ జాకీర్ ఖాన్, షేక్ సిలార్, సిద్ధిక్, షంషుద్దీన్, కరీముల్లా, సుల్తాన్, ఖాసీం, పఠాన్ హజార్ అలీఖాన్, పఠాన్ మొహమ్మద్ ఖాన్, బాషా, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 1న విజయవాడలో జరిగే వై నాట్ ఓపిఎస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

సిపిఎస్ సంఘాల నాయకులను అడ్డుకోవడం మానుకోవాలి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : సిపిఎస్‌ను రద్దు చేసి జిపిఎస్ ను ఉపసంహరించుకొని పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ సిపిఎస్ సంఘాల ఆధ్వర్యంలో సెప్టెంబర్ ఒకటో తేదీన విజయవాడలో జరిగే ధర్నా కార్యక్రమానికి సంఘాల నాయకులను హాజరు కావద్దని పోలీసులు నోటీసులు ఇవ్వడం యుటిఎఫ్ జిల్లా సహాయ అధ్యక్షుడు ఎస్.కె అబ్దుల్ హైయుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు కృపారావు శ్రీనివాసరెడ్డిలు డిమాండ్ చేశారు మండల కేంద్రమైన కొనకనమిట్ల జిల్లా పరిషత్ నుంచి పాఠశాలలో బుధవారం జరిగిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో సంఘ నాయకులు అబ్దుల్‌హైకి శ్రీనివాసులు రెడ్డికి కృపారావుకి పోలీసులు నోటీసులు ఇవ్వడాన్ని వాళ్ళు తీవ్రంగా ఖండించారు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సిపిఎస్ అని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగిస్తానని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నాలుగేళ్లు పూర్తయిన హామీని నిలబెట్టుకోలేదని వారు డిమాండ్ చేశారు.

కామాఖ్యా మృత శోధన అధ్వర్యంలో సహస్ర చండి హోమం

1200 మందికి పైగా పాల్గొన్న భక్తులు

విశాలాంధ్ర-మార్కాపురం : కామాఖ్య అమృత శోధన సంస్థ ఆధ్వర్యంలో గురుదేవులు శ్రీ అమృతానంద సరస్వతి కామాఖ్యా మృత మరియు రామమూర్తి గురువు ఆధ్వర్యంలో బుధవారం మండలం లోని తిప్పాయపాలెం గ్రామ సమీపంలోని కుందూరు వెంకటరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో సహస్ర చండి పారాయణ మరియు హెూమం భక్తుల సమక్షంలో కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా 108 హోమ గుండములలో 1200 మంది భక్తులు ఈ యాగంలో పాల్గొనడం విశేషం. ఈ చండీ యాగం కార్యక్రమం ఈనెల 21వ తేదీ న ప్రారంభమై 30వ తేదీ బుధవారం సాయంత్రం ముగిసింది. ఈ చండీయాగం కార్యక్రమంలో పాల్గొనేందుకు భక్తులు నూజివీడు, హైదరాబాదు, భద్రాచలం తదితర ప్రాంతాల నుంచి పాల్గొనడం విశేషం. ఈ పది రోజుల సహస్ర చండి పారాయణ,హెూమం లో పాల్గొని జయప్రదం చేసిన భక్తులకు నిర్వాహకులు కుందూరు వెంకట రెడ్డి, మాలపాటి చెన్నారెడ్డి లు కృతజ్ఞతలు తెలిపారు.